అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 23 మే 2026 పేజీలు : 04

# మైనింగ్, ఎక్సైజ్ అధికారులతో రాష్ట్ర ఎక్సైజ్, గనులు , జియాలజీ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర సమీక్ష


పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి కొల్లు రవీంద్ర

**అనంతపురం కలెక్టరేట్ మే 22 ప్రభాతవార్త**
అనంతపురం కలెక్టరేట్ లో ఉన్న మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఎక్సైజ్, గనులు, జియాలజీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న అనంతపురం ఎంఎల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగ రాజు కూడా ఉన్నారు. ఉచిత ఇసుక విషయంలో మైనింగ్ అధికారులు పకడ్బందీగా ఉండాలినీ, మైనింగ్ అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలి అలాగేనాటు సారా, మద్యం అక్రమ రవాణా, షాపుల టైమింగ్స్, ఎమ్మార్పీ విషయంలో అధికారులకు మంత్రి కీలక సూచనలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజల సౌకర్యార్థం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చారు. అనంతపురం జిల్లాలోని కలర్ గ్రానైట్ సమస్యలను పరిష్కరించి, కర్ణాటకతో ఉన్న రాయల్టీ వివాదాలను సర్దుబాటు చేస్తాము. మద్యం నాణ్యతను పరీక్షించడానికి ఐదు ప్రాంతాలలో అత్యాధునిక లాబొరేటరీలను ఏర్పాటు చేశాము.

మన రాష్ట్రానికి ప్రభుత్వంపై నమ్మకతో అనేక ప్రాజెక్టులు వస్తున్నాయి.. పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి కల్పించడమే ధ్యేయంగా కియా మోటార్స్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి సంస్థల తరహాలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తున్నాము.. పదవీ కాంక్షతో బురద చల్లే మాటలు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతున్నాడు.. ఈ మధ్యనే లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో రక్షణ రంగంలో పెద్ద ప్రాజెక్ట్ సత్యసాయి జిల్లాలో శ్రీకారం చుట్టారు. అమరావతి రైతులు మన రాజధానికి మరింత భూములు అందిస్తామని ముందుకు వస్తుంటే వారిని తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలు ఇలాంటి వక్రీకరించే వారి వ్యాఖ్యలను గమనించాలనీ మంత్రి చెప్పారు.

# రాప్తాడు ప్రాంతంలో జరుగుతున్న దారుణాలను మంత్రి నారా లోకేష్ తెలుసుకోవాలి

### నాకు ప్రాణహాని ఉందని నివేదికలు ఉన్నా గన్మెన్లను తొలగించారు

### రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి

**అనంతపురం, మే 22, (ప్రభాతవార్త బ్యూరో)**
రాప్తాడు శాసనసభ నియోజక వర్గంలో జరుగుతున్న దారణాలతోపాటు ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నిం చినందుకే తనకు గన్ మెన్లను తొలగించారని, తనకు ప్రాణహాని ఉందని పోలీస్ అధికారుల నివేదికలు ప్రభుత్వంవద్ద ఉన్నా తనకు గన్మెన్ల ను ఎలా తొలగిస్తారని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. తనకుగన్మెన్ లేకపోయి నా ప్రజల రక్షణతో తన పోరాటాన్ని కొనసాగి స్తానని, ప్రజా సమస్యలను ప్రశ్నిస్తూ ఉంటానని ఆయన వెల్లడిం చారు. వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక.. గన్ మెన్లను తొలిగిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాలోకేష్ తొలిసారి మంత్రి అయ్యాడని.. అసలు రాప్తాడు వంటి ప్రాంతంలో జరుగుతున్న దారుణాలు గురించి తెలుసుకోవాలన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న దౌర్జన్యాలు, దురాగతాలు, అక్రమాలు తెలుసుకొని సరిదిద్దు పనులను మంత్రి చేయాల్సింది ఉందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కురుబ లింగమయ్య హత్య, దళిత మైనర్ బాలిక పై అత్యాచారం, భూ వివాదంలో హత్య గురించి, హంద్రీనీవా కాలువకు లైనింగ్, పేరూరు డ్యాంకు నీరు ఇవ్వని పరిస్థితి పై దాడి ఎమ్మెల్యే పరిటాల సునీత, ఆమె సోదరులు, కుమారులవసూళ్లు, అక్రమాలు గురించి, ఇసుక అక్రమరవాణా, టమోటా మండీల్లో వసూళ్లు, కర్ణాటక అక్రమమద్యం, రేషన్ బియ్యం అక్రమరవాణా వంటి అంశాలగురించి తాను ప్రశ్నించానన్నారు. అనంతపురం శివారులో పాపంపేటలో అమాయక ప్రజల భూములు కాజేసేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయని ... దీనిని నేను అడ్డుకుంటున్నాను అన్న ఉద్దేశంతోనే మంత్రి నారా లోకేష్ దృష్టికి నాపై తప్పుడు సమాచారం ఇచ్చి గన్మెన్లు లేకుండా చేశారన్నారు. తనకు ప్రాణహాని ఉందని పదేళ్లపాటు గన్మెన్లు ఉండాలని గతంలో నివేదిక ఉందని అయితే ఇప్పుడు కనీస సమాచారం ఇవ్వకుండా తొలగించారన్నారు. నేను వాస్తవాలు చెబుతుండటం ఎమ్మెల్యే పరిటాల కుటుంబానికి నచ్చక.. వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయని అక్కసుతో గన్ మెన్లను తొలగించారన్నారు. దీని ద్వారా నాతో పాటు వైసీపీ శ్రేణుల్ని భయభ్రాంతులకు గురిచేయాలన్న ఉద్దేశ్యంతోనే గన్ మెన్లను తొలగించారన్నారు. గన్ మెన్ లు లేకపోతే నేను ప్రశ్నించడం మానేయనని.. ఈ ప్రాంత ప్రజలకు జరిగే ప్రతి నష్టాన్ని నిలదీస్తానని ప్రకాష్ రెడ్డి తేల్చి చెప్పారు... నియోజకవర్గ ప్రజల రక్షణతో తన పోరాటాన్ని కొనసాగిస్తారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో అనంతపురం రూరల్ జెడ్పిటిసి సభ్యుడితోపాటు వైసిపి నాయకులు గోపాల్ రెడ్డి, రాప్తాడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో లోకల్...నాన్ లోకల్ గొడవ సద్దుమణిగేనా...!

### - సందిరెడ్డి సంధి ప్రయత్నాలు ఫలించేనా...? - తల పట్టుకుంటున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ ...!


మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, మే 22 (ప్రభాతవార్త)**
ఇల్లు గెలిచి రచ్చ గెలవమన్నారు పెద్దలు. కానీ శ్రీ సత్యసాయి జిల్లాలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గం బిజెపిలో అంతర్గత విభేదాలు ఎక్కువయ్యాయి. మొన్న జరిగిన ఎన్నికల్లో ధర్మవరంలో బీజేపీ మాత్రం రచ్చ గెలిచి అధికారంలోకి వచ్చినా... సొంత ఇల్లు (పార్టీ) నిలబెట్టుకోవడంలో లోకల్ లీడర్లకు కొత్త కష్టాలు వచ్చి పడ్డాయి. ఎన్నికల ముందు పార్టీ జెండా మోసి, కష్టపడి గెలిపించిన స్థానిక కార్యకర్తలను కాదని...మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యక్తిగత కార్యదర్శి హరీష్ బాబు, డ్రైవర్ ప్రవీణ్ యాదవ్ వంటి స్థానికేతరులు పెత్తనం చెలాయిస్తుండటంతో ధర్మవరం బీజేపీలో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. లోకల్... నాన్ లోకల్ ఈ రెండు వర్గాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు రాష్ట్ర నాయకత్వం జరిపిన పంచాయతీ కూడా విఫలమవ్వడం, స్థానిక నేతలు మంత్రి పీఏ ముఖం మీదే తమ అసంతృప్తిని వెళ్లగక్కడం ఇప్పుడు ధర్మవరం రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారింది. ....సందిరెడ్డి సంధి కుదిరేనా...? .. ధర్మవరం బీజేపీలో గత కొద్దిరోజులుగా స్థానిక కమిటీకి, మంత్రి వ్యక్తిగత సిబ్బందికి మధ్య అంతర్గత పోరు నడుస్తోంది. ఈ నేపథ్యంలో రెండు గ్రూపుల మధ్య రాజీ కుదిర్చేందుకు బీజేపీ రాష్ట్ర నాయకుడు సంది రెడ్డి శ్రీనివాసులు పెద్ద మనిషిగా రంగంలోకి దిగారు. మూడు రోజుల క్రితం ధర్మవరంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింక చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నాగభూషణాచారి, డోల రాజారెడ్డితో పాటు మరికొందరు ముఖ్య కార్యకర్తలను పిలిపించి పంచాయతీ నిర్వహించారు. స్థానిక నాయకులకు, మంత్రి సత్య కుమార్ వ్యక్తిగత కార్యదర్శి హరీష్ బాబు, డ్రైవర్ ప్రవీణ్ యాదవ్‌కు మధ్య సయోధ్య కుదిర్చేందుకు ఈ చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే, ఈ రాజీ చర్చల్లో స్థానిక బీజేపీ నేతలు తమ ఆవేదనను, ఆగ్రహాన్ని అధిష్ఠానం ప్రతినిధి ముందు బహిరంగంగానే వెళ్లగక్కారు. పార్టీ ఆవిర్భావం నుండి, ఎన్నికల్లో గెలుపు కోసం నిక్కచ్చిగా పనిచేసిన తమకు విలువ లేకుండా.. మంత్రి పీఏ హరీష్ బాబు, డ్రైవర్ ప్రవీణ్ యాదవ్ వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరంగా ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా డ్రైవర్ ప్రవీణ్ యాదవ్ స్థానికుల పట్ల అభ్యంతరకరంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. వీరి అహంకారపూరిత వ్యవహారాలు నచ్చకే... తాము సొంతంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని, పట్టణ కమిటీని నడుపుకుంటున్నామని స్థానిక నేతలు స్పష్టం చేశారు. ....మంత్రిని కలవకుండా హరీష్ బాబు చక్రబంధం! .... కార్యకర్తలైనా, నాయకులైనా హరీష్ బాబు చెప్పినట్టే వినాలి.. అనేలా అక్కడ పరిస్థితులు మారాయని స్థానిక వర్గం ఆరోపించింది. నేరుగా తాము మంత్రి సత్యకుమార్ వద్దకు వెళ్లి సమస్యలు చెప్పుకుందామన్నా... పీఏ హరీష్ బాబు ఏదో ఒక రకంగా అడ్డుపడుతూ, సమస్యలు పరిష్కారం కాకుండా చేస్తున్నారని పెద్దమనిషి శ్రీనివాస్ రెడ్డి ఎదుటే తేల్చి చెప్పారు. ఎన్నికల ముందు నుండి పార్టీ కోసం రక్తం ధారపోసిన వారిని దూరం చేసేలా పీఏ వ్యవహరిస్తున్నాడని, కాబట్టి తాము ఎట్టి పరిస్థితుల్లోనూ హరీష్ బాబుకు సహకరించే ప్రసక్తే లేదని ఆయన ముఖం మీదే లోకల్ లీడర్లు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. గతంలో తమ సమస్యలను హేళనగా చూసిన ఈ స్థానికేతరుల పెత్తనాన్ని తాము అస్సలు సహించబోమని, కష్టమొచ్చినా నష్టమొచ్చినా నేరుగా మంత్రి సత్యకుమార్ వద్దే తేల్చుకుంటామని ధర్మవరం లోకల్ లీడర్లు ఒక రకమైన హెచ్చరికను మంత్రి దృష్టికి వెళ్లేలా పంచాయతీ పెద్దకు తేల్చి చెప్పారు. ప్రస్తుతం ఈ పంచాయతీ కాస్తా విఫలమవ్వడం... తీవ్ర అసంతృప్తితో ఉన్న క్యాడర్‌ను బుజ్జగించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ తన మిగతా పనులన్నీ వదులుకుని హడావిడిగా సొంత నియోజకవర్గానికి పరుగులు తీశారు. మరి సొంత పార్టీలోనే చెలరేగిన ఈ రెండు గ్రూపుల తగాదాలను మంత్రి ఎలా సమూలంగా తీరుస్తారు...? తన సొంత సిబ్బంది వైఖరి మార్చుకోమంటారా లేక స్థానిక కార్యకర్తలకు న్యాయం చేస్తారా...? అనేది ఇప్పుడు ధర్మవరంనియోజకవర్గంలో ఆసక్తికరంగా మారింది.

# రూ. 136 కోట్లతో పుట్టపర్తి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి పథకం..

### - 51 వేల 400 కోట్లతో ఆమడగూరు రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు

### - శాశ్వత తాగునీటి పథకం పనులకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


తాగునీటి పథకం కి భూమి పూజ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

**కొత్తచెరువు, మే 22 ప్రభాతవార్త.**
పుట్టపర్తి నియోజకవర్గానికి సంబంధించి భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు శాశ్వత తాగునీటి పథకం పనులకు సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఎమ్మెల్యే సింధూర రెడ్డి భూమి పూజ నిర్వహించారు. శుక్రవారం కొత్తచెరువు నాగుల కనుమ సమీపంలో బుక్కపట్నం చెరువు వద్ద ఆసియా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ (తి॥తీ) సహకారంతో, జిందాల్ వాటర్ వర్క్స్ ఆధ్వర్యంలో పుట్టపర్తి మున్సిపాలిటీకి మంజూరైన రూ.136.26 కోట్ల శాశ్వత సమగ్ర త్రాగునీటిపథకం పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లెరఘునాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2055 నాటి జనాభా (సుమారు 2 లక్షలు) అవసరాలకు అనుగుణంగా 90 లక్షల లీటర్ల నిల్వ సామర్థంతో ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారని, జిందాల్ సంస్థ ఆధ్వర్యంలో 2028 మే నాటికి పనులు పూర్తవుతాయన్నారు. పుట్టపర్తిలోని 11,700 కుళాయి కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీరు అందుతుందన్నారు. బుక్కపట్నం చెరువు పరిసరాలు పాపికొండలను తలపిస్తున్నాయని, ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌ద్వారా చెత్త నుండి సేంద్రియ ఎరువుల తయారీ, ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందని కలెక్టర్ శ్యాంప్రసాద్ స్పష్టంచేశారు. శ్రీసత్యసాయి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం రూ.1000 కోట్లు మంజూరు చేసింది. అలాగే చిత్రావతినది కాలుష్యనివారణకు రూ.1.50 కోట్లతో ఎస్టీపీ (ఠీగిశి) పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఈ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.136.26 కోట్లతో పునరుద్ధరించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. సత్యసాయి బాబా ఆశీస్సులతో నియోజకవర్గంలో పారిశ్రామిక విప్లవం రానుందని, ఆమడగూరు మండలంలో రూ.51,400 కోట్లతో రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కాబోతోందన్నారు. అలాగే పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ కూడా ఏర్పాటు కానుండడం మన జిల్లాకు గర్వకారణం అన్నారు. వీటి ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, పిహెచ్ డిఇ నరసింహా మూర్తి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, జిందాల్ ప్రతినిధులు కన్వీనర్ శ్రీనివాసులు టిడిపి నేత సాలక్క గారి శ్రీనివాసులు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూల శివప్రసాద్ చెరువు సంఘం అధ్యక్షులు నవీన్ సహకార సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్ పాల్గొన్నారు.

# మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్ పనులను నాసిరకం చేస్తే ఊరుకోను జెసి ప్రభాకర్ రెడ్డి అధికారులకు వార్నింగ్

### రైతులతో కలిసి పూలదండలతో శాలువా కప్పి మళ్లీ హెచ్చరిక ఐఎస్ఓ స్టాండర్డ్ తో పనులు చేయాలని హుకుం మా ఇంటి పనులు చేసినట్లు చేస్తామని అధికారులు హామీ



విలేకరులతో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్ రెడ్డి



అధికారులను సన్మానిస్తూ కాలువ ఆధునీకరణ పనులు బాగా చేయాలని మొక్కుతున్న జెసి

**అనంతపురం, మే 22, (ప్రభాతవార్త బ్యూరో)**
అనంతపురం జిల్లా సింగనమల మండలం ఎల్లనూరు, పుట్లూరు మండల ప్రాంత రైతులతో కలిసి టిడిపి నేత, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీప్రభాకర్ రెడ్డి శుక్రవారం అనంతపురంలోని హెచ్.ఎల్.సి ఆఫీస్‌కి వచ్చి సంబంధిత అధికారులకు తనదైన స్టైల్‌లో సుతి మెత్తగా హెచ్చరిక చేశారు. మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్ ఆధునీకరణ పనులకు కోట్లాది రూపాయల నిధులు వచ్చాయని ఐఎస్ఓ స్టాండర్డ్ తో పనులు చేయాలని, నాసిరకం పనులు చేస్తే ఊరుకోమని హెచ్చరిక చేశారు. అనంతపురం హెచ్.ఎల్.సి కార్యాలయ అధికారికి రైతులతో పూలదండలు వేయించి శాలువా కప్పి రైతుల సమక్షంలోనే జేసీ ప్రభాకర్ రెడ్డి సౌత్ కెనాల్ పనుల విషయంలో హెచ్చరికలు చేయడం విశేషం. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎప్పుడు లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సౌత్ కెనాల్ పనులు మీద,గేట్లమీదప్రత్యేకదృష్టి పెట్టారు. గత ప్రభుత్వంలో అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు కొట్టకపోయినాయి అంటే అప్పట్లో గేట్లకు గ్రీస్ కూడా పెట్టలేదని ఆరోపణ సంధించారు. ఇప్పుడు రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రిరామానాయుడు, సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా మారాజకీయ నాయకులు విన్నపం చేసుకుంటే గేట్లకు 5 కోట్ల 10 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. సౌత్ కెనాల్ ఆధునికరించడంతోపాటు కాలువల్లో పూడిక మట్టి తీసేందుకు కోటి 10లక్షలు మంజూరు చేసినట్లు జేసీ ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. సౌత్ కెనాల్ కింద బ్రాంచ్ కెనాల్ మరమ్మతి చేసేందుకు దాదాపు రెండు కోట్ల చిల్లర రూపాయలను ప్రభుత్వం ఇచ్చింది అన్నారు. మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్ కింద అన్ని పనులకు దగ్గర దగ్గర మనకు ఎనిమిదిన్నర కోటి వచ్చిందని ఆయన వెల్లడించారు.. మేము ఇక్కడి ఆఫీసుకు ఎందుకు వచ్చామంటే ఇద్దరో.. ముగ్గురో.. నలుగురో... కాంట్రాక్టర్లు ఉంటారు. ఇప్పుడు నాసిరకం పనులు చేసిపోతే నీళ్ల సరిగా రాక రైతులు ఇబ్బంది పడతారు. సౌత్ కెనాల్ కింద మూడు మండలాల్లో నాజిరకం పనిచేసిపోతే దాదాపు ఐదు లక్షల మంది రైతులు ఇబ్బంది పడతారు అన్న విషయాన్ని నీటిపారుదల శాఖ అధికారులు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కాంట్రాక్టులు చేసే పనులు ఇండియన్ స్టాండర్డ్ ప్రకారం ఉండాలి. పనులు పూర్తయిన తర్వాత కాలువలు తెగిపోతే మళ్ళీ వేసే పరిస్థితులు లేరు అన్న విషయాన్ని గుర్తించాలని జెసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఐ ఎస్ ఓ సెట్టర్లని బిగించాలి. అదేవిధంగా సౌత్ కెనాల్సిలో ప్రస్తుతం పూడిక ఉంది. నీళ్ల వదిలితే సెట్టర్సు పూర్తిగా ఎత్తేందుకు వీలు లేదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేస్తున్నాం... అధికారులు సిబ్బంది ఏమన్నారంటే మీతో కలిసి మరో మీటింగ్ పెట్టుకుని చర్చిస్తావని చెప్పారని ఆయన వెల్లడించారు. మా ఇంటి పనులు చేసినట్లు కాలువ ఆధునికరణ పనులు చేస్తామని సంబంధిత అధికారులు చెప్పినట్లు జేసీ ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు.. ఈ సందర్భంగా విలేకరులతో హెచ్. ఎల్.సి జిల్లా అధికారులు విలేకరులతో మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం తాడపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఇక్కడికి వచ్చినందుకు సంతోషం . మాకు చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి వాటిని జిల్లా అధికారులు దృష్టికి తీసుకుపోయి ఆధునికరణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడపత్రి టిడిపి నాయకులు రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆర్టీసీ బస్సుల్లో ఎందుకు ప్రయాణించరు..?!

- పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించాలన్న ప్రధాని పిలుపును అందుకోరా?
- ఒక ఎమ్మెల్యే, ఎంపీ బయటికొస్తే పదుల సంఖ్యలో వాహనాల కాన్వాయ్‌లు
- పెట్రోల్, డీజిల్ ఆదా బాధ్యత సామాన్యులకేనా ప్రజాప్రతినిధులకు పట్టదా
- ఆర్టీసీ బస్సుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ప్రత్యేక రిజర్వు సీట్లు కేటాయింపు
- ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే సామాన్యుల సమస్యలు తెలుసుకునే అవకాశం



**ఉరవకొండ, మే 22 ప్రభాతవార్త**
ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రభుత్వ ప్రజా రవాణా వ్యవస్థకు చెందిన ఆర్టీసీ బస్సుల్లో ఎందుకు ప్రయాణించరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పెట్రోల్, డీజిల్‌ను ఆదా చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును అందుకుంటే ప్రతిరోజూ వేల లీటర్ల ఇందనాన్ని పొదుపు చేయవచ్చని తెలిసినా విలాసవంతమైన కార్లలోనే పదుల సంఖ్యలో వాహన కాన్వాయ్ మధ్య ఎందుకు రాకపోకలు సాగిస్తారని అంటున్నారు. ఎమ్మెల్యే, ఎంపీలు ఎక్కడినుంచో రారని మన మధ్యలో మన నుంచే మనం ఎన్నుకుంటేనే వస్తారని అలాంటపుడు నూటికి 90శాతం మంది వినియోగించే ప్రజా రవాణా వ్యవస్థను ప్రజాప్రతినిధులు ఎందుకు వినియోగించుకోరని చెబుతున్నారు. ఎమ్మెల్యే, ఎంపీల కోసం ప్రజా రవాణా వ్యవస్థకు చెందిన ఆర్టీసీ బస్సుల్లో ముందు వైపున ప్రత్యేకించి సీట్లు కేటాయించబడి ఉంటాయని వారు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు కల్పించబడి ఉంటుందని అలాంటప్పుడు ఇందన కొరత ఎదుర్కొంటున్న ఈ తరుణంలో సౌకర్యాన్ని ఎందుకు వినియోగించుకోరాదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఎమ్మెల్యే, ఎంపీలు కార్లు వదిలి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తే వివిధ స్థాయిల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు సైతం వారి అడుగు జాడల్లోనే నడిస్తే మంచి ఫలితాలు వస్తాయంటున్నారు. ఒకవైపు ఇందన పొదుపుతోపాటు ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకునే అవకాశం కలుగుతుందని చెబుతున్నారు. ప్రజా ప్రతినిధులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడానికి ముందుకొస్తే అధికారులు సైతం వారి బాటలోనే నడుస్తారని అప్పుడు ఇందన పొదుపు ఊహించిన దాటికంటే ఎక్కువ ఉంటుందంటున్నారు. ఒకప్పుడు కలెక్టర్, జేసీ, ఇతరత్రా జిల్లా అధికారులు, ఆర్డీవోలు మాత్రమే కార్లలో కార్యాలయాలకు రాకపోకలు సాగించే పరిస్థితులు ఉండగా నేడు ఒక కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ స్థాయి మొదలు, మండలస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ ప్రజా ప్రతినిధులకు ఏమాత్రం తీసిపోమన్నట్లు వ్యక్తిగత విలాస వంతమైన కార్లలోనే రాకపోకలు సాగిస్తున్నారు. తత్ఫలితంగా ప్రతి నిత్యం వేల లీటర్ల డీజిల్, పెట్రోల్ ఖర్చు అవుతోంది. చిన్న, పెద్దస్థాయి ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు, సిబ్బంది కూడా ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకుంటే ఇందన పొదుపు ఊహించిన దానికంటే ఎక్కువ జరిగి తద్వారా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు కూడా తగ్గుముఖం పట్టి సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఊరట లభిస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పెట్రోల్, డీజిల్ ఆదా చేయాల్సిన బాధ్యత ఒక్క ప్రజలదే కాదని ప్రజా ప్రతినిధులు, అధికారులపై కూడా ఉందని ఇప్పటికైనా వారు గుర్తిస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయని ప్రజలు కోరుతున్నారు.

# గాలి వానకు అరటి పంట నేల మట్టం

బెలుగుప్ప, మే 22 ప్రభాతవార్త



రాత్రి కురిసిన గాలి వానకు అరటి పంట పూర్తిగా నేల మట్టం అయిన దృశ్యం

వండలంలోని గంగవరం గ్రామంలో రాత్రి కురిసిన గాలివానకు చేతికి వచ్చిన ఐదు ఎకరాలలోని అరటి పంట పూర్తిగా నేలమట్టం కావడంతో గుండె పగిలేలా రోదించడం జరిగింది మరొక మూడు నెలలలో పంట అమ్ముకొని తన అప్పులు తీర్చుకోవాలని ఎంతో ఆశపడిన రైతు కంబదూర్ మహమ్మద్ రసూల్ కు చివరకు తన కన్నీరే మిగిలింది దాదాపు ఆరు లక్షల పెట్టుబడి పెట్టి కంటికి రెప్పలా కాపాడిన అరటి పంట పూర్తిగా నేలమట్టం అయింది తనను ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీటితో వేడుకోవడం జరిగింది.

# సొంత జెసిబితో కంప చెట్లు తొలగించిన టిడిపి నేత సిద్దయ్య

బ్రహ్మసముద్రం మే 22 ప్రభాతవార్త



సొంత జెసిపి తో కంపచెట్లు తొలగిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం భైరసమ్మున్ద్ర గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకుడు సిద్దయ్య నాగిరెడ్డి పల్లినుండి భైరస ముద్రం గ్ర్రామ వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు తో ప్రయాణి కులకు ఇబ్బంది కరముగా ఉన్నందున సి ద్దయ్య తన సొంత జెసిబితో కంపచేట్లను తొలగించ్నడ జరిగింది తనసొంత జెసిబితో చెట్లను తొలగిస్తున్న సిద్దయ్యను గ్రామస్తు లు కొనియాడారు.

# నీటి సంపులో పడి వ్యక్తి మృతి

బ్రహ్మసముద్రం మే 22 ప్రభాతవార్త



మృతి చెందిన వ్యక్తి మహమ్మద్ గౌస్

బ్రహ్మసముద్రం మండలం పిల్లల పల్లి గ్రామంలో మాల మల్లన్న ఇంటికి అనంతపురం చంద్రబాబు నగర్ లో ఉన్న మహమ్మద్ గౌస్ వయస్సు 25 సంవత్సరాలు తండ్రి ఆన్సర్ టైల్స్ వేయడానికి వచ్చి గురువారం రాత్రి 1.00 సమయములో మల్లన్న ఇంటి ముందర ఉన్న సంపు పక్కలో నల్ల బండపై కూర్చుని. సెల్ ఫోన్ చూస్తూ నల్ల బండ పై పెట్టిన చేయి జారి ప్రమాదవశాత్తు సంపులోకి పడి ఊతరాక ఊపిరాడక చనిపోయినట్టు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.

# భారీ వర్షానికి నేలకొరిగిన అరటిపంట ...రైతన్న తీవ్ర ఆవేదన



వర్ష ప్రభావానికి నేల పాలైన అరటిపంట దృశ్యం



మీడియాతో మాట్లాడుతున్న బాధిత రైతు కనుక శ్రీనివాసులు

కంబదూరు, మే 22, ప్రభాత వార్త

కంబదూరు మండలం అండేపల్లి గ్రామానికి చెందిన ఉద్యాన రైతు కనక శ్రీనివాసులు తనకు చెందిన మూడు ఎకరాల పొలంలో అరటి పంట సాగు చేశారు. అయితే గురువారం రాత్రి కంబదూరు మండలంలో కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల ప్రభావంతో అరటి తోట పూర్తిగా నేలకొరిగింది. దీంతో సుమారు రూ.2.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. కాయ దశలో ఉన్న అరటి పంట ఒక్కసారిగా నేలపాలవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలంశ్రమించి పండించిన పంట చేతికిరాకపోవడంతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోయారు.పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించాలని బాధిత రైతులు కోరుతున్నారు. అలాగే నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం

కనేకల్ మే 22 ప్రభాతవార్త



కణేకల్ క్రాస్‌లోని శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ ఆవరణలో ఈనెల 24వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ యు. రవికుమార్ తెలిపారు. ప్రముఖ కిమ్స్ సవేరా హాస్పిటల్ సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొనే వారికి ఉచితంగా జి.ఆర్.బి.యస్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో వంటి ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఛాతీ నొప్పి, గుండెదడ, ఆయాసం, కళ్లతిరగడం వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, మరిన్ని వివరాల కోసం 8886662048 నంబర్‌ను సంప్రదించాలని యు. రవికుమార్ కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని రవికుమార్ తెలిపారు.

# పెనుకొండ సివిల్ సప్లై గోడౌన్ ముందు హమాలీలు నిరసన

**పెనుకొండ మే 22 ప్రభాతవార్త** : ఏపీ సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెనుకొండ సివిల్ సప్లై గోడౌన్ ముందర సివిల్ సప్లై హమాలీలు రెండో రోజు నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజు సిఐటియు మండల కన్వీనర్ బాబావలి మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని లేనిపక్షంలో బిక్షం ఎత్తుకునే పరిస్థితి వస్తుందని, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పాత పద్ధతిలోనే బిల్లులు చెల్లించాలని, కూలి రేట్లు పెంచాలని హమాలీలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని తమ న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు హనుమంతు, సుధాకర్, బాబు, వలి, ఓబులేసు, అక్కులప్ప, తిప్పన్న, సలీం, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# చాపిరి సింగిల్ విండోలో రైతులకు సబ్సిడీ ధరలతో ఎరువుల పంపిణీ

**రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**చాపిరి సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ**



సబ్సిడీ ధరలతో రైతులకు ఎరువుల పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, మే 22 (ప్రభాతవార్త)

కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలో రైతులకు అవసరమైన ఎరువులను సరసమైన ధరలకు అందించేందుకు చాపిరి సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల కంటే ఒక్కో బస్తాపై రూ.100 తక్కువ ధరకు రైతులకు ఎరువులు అందించడం విశేషంగా నిలిచింది. చాపిరి సింగిల్ విండో అధ్యక్షులు మల్లీపల్లి నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని రైతులకు ఎరువుల బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లీపల్లి నారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు రైతులకు ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రైతులకు అవసరమైన సమయంలో నాణ్యమైన ఎరువులను తక్కువ ధరలకు అందించడం ప్రభుత్వ రైతు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, పాపంపల్లి రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళ వెంకటేశులు, పట్టణ అధ్యక్షుడు డిష్ మురళి, జిల్లా అధికార ప్రతినిధి కొల్లాపురప్ప, జిల్లా మైనార్టీ నాయకుడు షామీర్ భాష, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, కురుబ దొణస్వామి, కామక్కపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, రైతులు హాజరయ్యారు.

# మట్కా బీటర్ అరెస్ట్ నగదు స్వాధీనం కేసు నమోదు

డి.హిరెహాళ్ మే 22 ప్రభాతవార్త

మట్కా బీటాను అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ రామకృష్ణారెడ్డి చెప్పారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండలం కొసగుడం గ్రామంలో మట్కా రాస్తున్నట్టు రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణకు అందిన సమాచారం మేరకు దాడి చేసి మట్కా బీటర్ ను అరెస్టు చేసినట్లు ఎస్.ఐ. తెలిపారు. నిందితుడి ని అరెస్టుచేసి రూ.11,350లు నగదు, మట్కా చీటీలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ.చెప్పారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం అందించాలని పోలీసులకు సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగ ఉంచుతామని ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ గంగన్న, సిబ్బంది రామాంజినేయులు, రమేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

**డి.హిరెహాళ్ మే 22 ప్రభాతవార్త**



అదృశ్యమైన శ్రీనివాసులు

వ్యక్తి అదృశ్యంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్ఐ అందించిన వివరాల మేరకు డి.హిరెహాళ్ మండలం పులకుర్తి గ్రామానికి చెందిన నేమకల్లు శ్రీనివాసులు గత 9 రోజుల క్రితం అద్నుశ్య అదృశ్యమైనట్లు భార్య నేమకల్లు మహాలక్ష్మి ఫిర్యాదు చేసినట్లు ఎస్.ఐ. చెప్పారు. ఆయన అదృశ్యం శ్రీనివాసులు ఈనెల 13న సాయంకాలం బయటకు వెళ్లి తిరిగి రాలేదని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎవరితోనూ ఎక్కువగా కలవడు, సరిగా మాట్లాడడు. ఆచూకీ తెలిస్తే క్రింది నంబర్లకు 9490109174, 9440796825 సమాచారం అందించాల్సిందిగా ఎస్ఐ తెలిపారు.

# రీ సర్వేను పగడ్బందీగా నిర్వహించండి

గుమ్మఘట్ట మే 22 ప్రభాతవార్త



రీసర్వే ను పరిశీలించిన దృశ్యం

మండల పరిధిలో కలుగోడు గ్రామ రెవిన్యూ పంచాయతీ పరిధిలోని కలుగోడు గ్రామం వద్ద జరుగుతున్న భూముల రీ సర్వేను శుక్రవారం పరిశీలించారు. భూముల రీ సర్వేను పరిశీలించి పగడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సక్రమంగా రీ సర్వే ను నిర్వహించాలని ఐ ఓ ఆర్ అంజలి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతులను రీ సర్వే జరుగుతున్న తీరును ఐఓఆర్ అంజలి అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్షన్ ఆఫ్ రీసర్వే అంజలి , తహాశీల్దార్ రజాక్‌వలి, వీఆర్వో రుద్రముని,సర్వేయర్ సుకర్ణ, రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ లేక కాలనీవాసుల అవస్థలు

**-కురిసిన స్వల్ప వర్షానికే నిలుస్తున్న నీరు**

**-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**-లేపాక్షి ఇందిరమ్మ కాలనీవాసుల ఆందోళన**

లేపాక్షి, మే 22 ప్రభాతవార్త



ఇందిరమ్మకాలనీలో నిలిచిన వర్షం నీరు

మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం రాత్రి కురిసిన స్వల్ప వర్షానికే కాలనీలో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది. కాలనీ ఏర్పడి దాదాపు 20ఏళ్లు దాటుతున్నా..ఇంతవరకు మురుగునీటి కాలువల నిర్మాణానికి నోచుకోలేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షం వచ్చిన ప్రతిసారీ లోతట్టు ప్రాంతాల్లో నీరుభారీగా నిలిచిపోతోంది. రహదారులన్నీ జలమయమై, బురదమయంగా మారడంతో కనీసం నడవలేని స్థితి ఏర్పడిందని కాలనీవాసులు వాపోతున్నారు. నిలిచిన నీటి కారణంగా దోమలు విజృంభించి, అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వినతులు ఇచ్చినా ఫలితం శూన్యమని ఈ సమస్యపై గతంలో అనేకమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినా ఎవరూ పట్టించుకోలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం తప్ప, మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంలో విఫలమయ్యారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఇందిరమ్మ కాలనీలో తక్షణమే డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి తమ ఇబ్బందులను తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# లేపాక్షిలో "ప్రజాదర్బార్"

**-21 అర్జీల స్వీకరణ**

లేపాక్షి, మే 22 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలయ్య పిఏ వీరయ్య



వినతులను స్వీకరిస్తున్న దృశ్యం

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం లేపాక్షి వెలుగు కార్యాలయంలో "ప్రజాదర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలు హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పీఏలకు అర్జీల రూపంగా వివరించారు. ప్రజల విన్నపాలను శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు కొన్ని సమస్యలపై తక్షణమే స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలు త్వరగా కొలిక్కి రావడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వినతుల్లో 21 అర్జీలను వెనువెంటనే ఆన్‌లైన్ చేయించి, సంబంధిత వ్యక్తులకు రశీదులను అందజేశారు. ఈ సందర్భంగా పీఏలు మాట్లాడుతూ "ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ప్రజాదర్బార్ ఒక వారధిలా నిలుస్తుందని, ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం లభించేలా కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ జెడ్పిటిసి కిష్టప్ప, నాయకులు మారుతిప్రసాద్, అశ్వర్థనారాయణ, జయకృష్ణారెడ్డి, నరసింహులుతో పాటు మండల, గ్రామ స్థాయి అధికారులు, పార్టీ ముఖ్య నేతలు, "స్వర్ణ ఆంధ్ర యంగ్ ప్రొఫెషనల్స్" ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోలార్ కాంతుల ఆదాయంపై ప్రజల్లో చైతన్యం కల్పించండి

**-ప్రతి శుక్రవారం గార్బేజ్ క్లీనింగ్ నిర్వహించాలి**

**-మండల స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేసిన...జిల్లా డిపిఓ సమత**

గోరంట్ల, మే 22 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా డిపిఓ

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో శుక్రవారం మండల స్థాయి అధికారులతో జిల్లా పంచాయతీరాజ్ అధికారి సమత ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా సూర్యఘర్‌పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి సోలార్‌ను ప్రతి ఇంటిపైన ఇన్‌స్టాల్ చేసుకొనే విధంగా మోటివేట్ చేయాలని ఆదేశించారు. ఇందులో ఎస్‌సి, ఎస్‌టి కులాల వారికి పూర్తి ఉచితమని, బిసిలకు 2 కిలో వాట్స్‌కు 60 వేల రూపాయలు సబ్సిడీ లభిస్తుందని, 3 కిలో వాట్స్ కైతే 78 వేలు సబ్సిడీ లభిస్తుందన్నారు. ఇన్‌స్టాల్ చేసిన వీక్‌లో సబ్సిడీ అమౌంట్ అకౌంట్‌కు జమ అవుతుందన్నారు. 20 సంవత్సరాల సర్వీస్ వారంటీ కూడా కంపెనీని బట్టి ఇస్తారన్నారు. సెన్సస్ మండల వ్యాప్తంగా ఇప్పటికే 83 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. సిఎస్‌సి కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ 27లో 20 పూర్తయ్యాయని, ఏడు ఇంకా నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఐహెచ్‌ఎల్ 100 శాతం పూర్తి అయ్యాయని, ప్రతి స్కూల్‌లో డ్రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ మరియు రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఉండేలాగా చూసుకోవాలని ఎంఈఓకు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు సూచించారు. ప్రతి గురువారం స్వచ్ఛ పథము కార్యక్రమంలో భాగంగా కనెక్టివిటీ రోడ్స్‌ను శుభ్రపరచాలని, ప్రతి శుక్రవారం గార్బేజ్ క్లీనింగ్ చేయాలనీ ఆదేశించారు. హౌస్ ట్యాక్స్ కలెక్షన్ 2026-27 సంవత్సరానికి సంబంధించి మే నెలలో కట్టినట్టు అయితే 5 శాతం డిస్కౌంట్ ప్రభుత్వం నుండి వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కమలాబాయి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేత అరెస్ట్

**రూ.1.10 లక్షలు స్వాధీనం**

గుత్తి, మే 22 ప్రభాతవార్త



గంజాయి విక్రేతను అరెస్ట్ చేసిన దృశ్యం

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ... మట్కా నిర్వహించడమే కాకుండా గంజాయి విక్రయిస్తున్న నిందితుడు స్థానిక హరిజన వీధికి చెందిన తపిల రఘును అరెస్ట్ చేసి అతడి వద్ద నుండి మట్కా పట్టీలు, గంజాయి, నగదును స్వాధీన పరుచుకున్నట్లు అర్బన్ సిఐ రామారావు తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వివరాలు వెల్లడించారు. గత కొంతకాలంగా నిందితుడు ప్రజలకు ఆశ చూపుతూ నామమాత్రపు పెట్టుబడికి వేల రూపాయలు వస్తాయని మట్కా నిర్వహిస్తూ ప్రజలను మోసం చేసేవాడని వివరించారు. ఇదే అదునుగా గంజాయి వ్యాపారం సైతం నిర్వహించేవాడని తెలిపారు. సమాచారం మేరకు ఫుట్‌బాల్ గ్రౌండ్ వద్ద ఉండగా అతడిని అరెస్టు చేసి మట్కా చీటీలు, 50 గ్రాముల గంజాయి, లక్ష పదివేల రూపాయల నగదును స్వాధీనపరుచుకున్నామని ఆయన వివరించారు. ఈ కేసులో గతంలోనే కొంత మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఆ కేసులో భాగంగా ప్రస్తుతం ఇతడిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వారిని సైతం త్వరలో అరెస్ట్ చేస్తామని సిఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎఎస్ఐలు రామాంజి, థామస్, హెడ్ కానిస్టేబుల్ రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వాసి పాముకాటుతో మృతి

గోరంట్ల మే 22 ప్రభాతవార్త.



మృతి చెందిన తెలంగాణ వాసి.

మండలంలోని మల్లాపల్లి గ్రామ సమీపంలోని ఒక షెడ్డులో నిద్రిస్తుండగా శుక్రవారం పాముకాటుకు గురై తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ జిల్లా పెద్దవనుడి మండల వాసి వడ్డేమాన్ బుచ్చయ్య (51) మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నారు.

# ఇతర ప్రాంతాలకు ఎరువులు తరలించడం నిషేధం

**- ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు**

**- ఉరవకొండలో ఇన్‌పుట్ డీలర్లకు అవగాహన సదస్సు**

ఉరవకొండ, మే 22 ప్రభాతవార్త




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ. చిత్రంలో ఏవో బి.రామకృష్ణుడు

ఎరువులను ఇతర ప్రాంతాలకు తరలించడం నిషేధించడం జరిగిందని వ్యవసాయశాఖ ఉరవకొండ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని వీరశైవ కళ్యాణ మండపంలో శుక్రవారం మండలంలోని ఇన్‌పుట్ డీలర్లకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించగా ఆయనతోపాటు ఏవో బి.రామకృష్ణుడు, డీలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ ఖరీఫ్, రబీ పంట కాలల ప్రణాళికలపై దిశా నిర్ధేశం చేశారు. మండలంలోని యూరియా, డీఏపీ ఎరువులను కేవలం మండలంలోని రైతులకు మాత్రమే విక్రయించాలన్నారు. కర్నాటక వంటి పొరుగు ప్రాంతాలకు చెందిన రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మకాలు జరుపరాదన్నారు. ఐఎఫ్ఎంఎస్ నంబర్ కల్గిన ప్రతి ఇన్‌పుట్ డీలర్ ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటిస్తూ ఎరువులు, పురుగుల మందుల అమ్మకాలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. స్టాక్ వివరాలు, అమ్మకాలు తదితరాలు కచ్చితంగా ఉండాలని, రైతులకు విక్రయాల సమయంలో సరైన బిల్లులు ఇవ్వడంలో ఎలాంటి నిర్వక్ష్యం వహించరాదన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులు అందించడం ప్రతి డీలర్ బాధ్యతని చెబుతూ ప్రభుత్వ మార్గదర్శకాలపై రైతులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నిబ ంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

# వర్షం రాకతో ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం..!

**- వేసవి ఎండలు, వడగాల్పుల నుండి ఉపశమనం**

ఉరవకొండ, మే 22 ప్రభాతవార్త



ఉరవకొండలో వర్షం కురుస్తున్నప్పటి దృశ్యం

వర్షం రాకతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గడిచిన 3 నెలల కాలంలో విపరీతమైన వేసవి ఎండలు, వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు, పశుపక్షాదులు వర్షం రాకతో ఉపశమనం పొందారు. శుక్రవారం తెల్లవారుజాము మోదలు మధ్యాన్నం వరకు అక్కడక్కడా ఒక మోస్తారు. మరికొన్ని చోట్ల భారీ వర్షం రాకతో రోడ్లపైకి నీరు చేరింది. నిన్నా మొన్నటి వరకు ఉదయం 10 గంటలు దాటితే ఇంటి నుండి బయటకు వెళ్లాలంటేనే జంకే పరిస్థితులు ఉండి మధ్యాన్నం సమయాల్లో జన సంచారం తగ్గిపోవడం కనిపిస్తూరాగా వర్షం వచ్చి భూతాపం తగ్గడంతో శుక్రవారం మధ్యాన్నం సమయంలో సైతం జన సంచారం అధికంగానే కనిపించింది.

# జనగణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**- జన గణనలో అట్టడుగు వర్గాలకు అన్యాయం జరగకుండా చూడాలి - వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి న్యాయవాది కురుబ పేరూరు నాగిరెడ్డి డిమాండ్**

అనంతపురం , మే 22 (ప్రభాతవార్త బ్యూరో)



కురుబ పేరూరు నాగిరెడ్డి

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న జన గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి న్యాయవాది కురుబ పేరూరు నాగిరెడ్డి డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కొనసాగుతున్న జన గణన ప్రక్రియ పేద బడుగు బలహీన వర్గాలకు ప్రయోజనం చేకూరేలా ఉండాలని, వారి జనాభా లెక్కింపు లేదా నమోదులో ఎటువంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ఖచ్చితమైన సాంకేతిక పద్ధతిలో లెక్కించాలన్నారు. రాజ్యాంగబద్ధంగా దేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలు అనుభవిస్తున్నటువంటి ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలను అధిగమించేలా వారి హక్కులను పెంపొందించేలా ఉండాలన్నారు. భవిష్యత్తులో రాబోయే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో అట్టడుగు వర్గాలకు ప్రయోజనాలు పెంపొందించేలా సక్రమమైన పద్ధతిలో లెక్కించి వాస్తవాలను సమాజానికి తెలపాలన్నారు. ఆ దిశగా వారికి భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలు అందాలని పేర్కొన్నారు. రోజురోజుకు దేశ జనాభాలో బడుగు బలహీన వర్గాల శాతం పెరిగిందని ఆ దిశగా వారికి అందాలి. అయితే రాజకీయ సామాజిక ఆర్థికపరమైన అవకాశాలు నేటికీ అందలేదని కనీసం ప్రస్తుతం జరుగుతున్నటువంటి దేశ జన గణన ప్రక్రియలో అన్ని వర్గాలకు అవకాశాలు పెంపొందేలా జరుగుతుందని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు. జరగబోయే నియోజకవర్గాల పునర్ విభజన ప్రక్రియలో ఓ బి సి,అట్టడుగు రిజర్వేషన్ వర్గాలకు ఫలాలు పెంపొందించేలా ఉండాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రాల్లో పాలిత పార్టీలు, ఉన్నత వర్గాలు వారికీ అనుగుణంగా జన గణన చేపట్టి బడుగులకు అన్యాయం జరిగేలా ఉండకూడదన్నారు. ప్రస్తుత నేటి ఆధునిక యుగంలో అన్ని వర్గాలు చైతన్యవంతంతో కూడిన సామాజికంగా చైతన్యవంతులవుతున్నారని ఆ విషయాన్ని ప్రభుత్వాలు గమనించాలన్నారు. ఈ ప్రక్రియలో పారదర్శకను పాటించడం చాలా ముఖ్యమని కూడా ఆయన డిమాండ్ చేశారు.

# మున్సిపల్ వార్డుల విభజన పట్ల వైకాపా అభ్యంతరం

గుత్తి, మే 22 ప్రభాతవార్త



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న వార్డుల పునర్విభజనలో శాస్త్రీయత లోపించిందని వైకాపా నాయకులు ఆరోపించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో విలీనమైన చెట్నేపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో వార్డుల విభజనలో రెవెన్యూ వార్డులు, ఎలక్షన్ వార్డులు అంటూ విభజించడం పట్ల ప్రజలకు తీవ్ర సౌకర్యం ఏర్పడుతోందని వారు విమర్శించారు. తమ ఫిర్యాదును పరిగణలోకి తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురుప్రసాద్‌యాదవ్, జిఎం బాష, కెఎం రంగనాయకులు, అరుణ్‌కుమార్, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురంలో అకాల వర్షాలు - ఆత్మకూరు, రాప్తాడులో భారీ వర్షం

అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో గురువారం రాత్రి కొన్ని మండలాల్లో అకాల వర్షం కురిసింది. వర్షంతో వాతావరణం చల్లబడింది. ఇన్నాళ్ల మండుతున్నాయి ఎండలతో ఇబ్బంది పడ్డ ప్రజలు ఈ వర్షంతో కొంత ఉపశమనం కలిగించినట్లు అయ్యింది.. ఎక్కువ మండలాల్లో వర్షం కోసం ఎదురు చూస్తుంటే రాప్తాడు, ఆత్మకూరు ఇలాంటి కొన్ని మండలాల్లో కొంతమంది రైతుల పంటలు కూడా చాలా వర్షాల వల్ల దెబ్బ తిన్నాయి. గురువారం రాత్రి వర్షపాత వివరాలను పరిశీలిస్తే.. రాప్తాడులో ఆత్మకూరులో 72, రాప్తాడు 68, సింగనమల, తాడపత్రిలో 52, గుమ్మగట్టలో 58, రాయదుర్గము, కళ్యాణ దుర్గంలో 44, బుక్కరాయసముద్రం, అనంతపురం రూరల్ లో 38 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

అనంతపురం అర్బన్ లో 35, బ్రహ్మసముద్రంలో 30, నార్పల్లో 24, కుడేర్ 24, బెలుగుప్పలో 23, సెట్టూరులో 21 మిల్లీమీటర్ల వర్షం వచ్చింది.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

## - ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు హాజరు



మాట్లాడుతున్న బాలల హక్కుల కమిషన్ సభ్యులు



హుండీలను చిన్నారులకు అందజేస్తున్న దృశ్యం

కూడేరు, మే 22 ప్రభాతవార్త

ఆర్డిటి, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కిషోరి వికాసం కార్యక్రమాన్ని కరుటపల్లి గ్రామ ంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ గౌరవ సభ్యులు డాక్టర్ శ్రీనివాసమూర్తి, పద్మలత, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శశికళ, ఉరవకొండ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరం వేసవి సెలవుల సందర్భ ంగా గ్రామాలలో 11 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాల బాలి కల కో సం కిషోరి వికాసం కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్ర మాన్ని మే 1వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ప్రతి మంగళవారం, శుక్రవారం రోజుల్లో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారం తో నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. అలాగే, పిల్లలకు ఏవైనా సమస్యలు ఎదురైన ప్పుడు ప్రత్యేకంగా పనిచేస్తున్న చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 100 లేదా ఉమెన్ హెల్ప్‌లైన్ 181 నంబర్లకు సమాచారం అందిస్తే తక్షణ సహాయ ం లభిస్తుందని తెలిపారు. భారత ప్రభుత్వం పిల్లల కోసం ప్రత్యేకంగా పలు చట్టాలను రూపొందించిందని, అందులో లైంగిక వేధింపుల నుండి బాలలకు రక్షణ చట్టం (పోక్సో యాక్ట్), బాల్య వివాహ నిరోధక చట్టం, బాలల న్యాయ చట్టం వంటి చట్టాలు బాలల రక్ష ణ కోసం అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. పిల్లల రక్షణ మరియు సంక్షే మం కోసం ఆర్డిటి చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సమన్వయకర్తలు ఆదినారాయణ, నల్లపరెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మంజునాథ్, జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ సమన్వయకర్త కృష్ణమాచారి, ఐసిపిఎస్ సిబ్బంది చంద్రకళ, వెంకటేశ్వరి, రెడ్స్ అనిత, ఐసిడిఎస్ సురేఖ, చిన్నారులు పాల్గొన్నారు.

# డిజిటల్ అసిస్టెంట్లు, వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీల వేతనాల నిలిపివేత

## - ఉత్తర్వులను తీవ్రంగా ఖండించిన ఎపిజిఈఏ

అనంతపురం న్యూటౌన్, మే 22 ప్రభాతవార్త

అనంతపురం స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారి ఇచ్చిన ఉత్తర్వుల ద్వారా జిల్లాలోని డిజిటల్ అసిస్టెంట్లు, వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీల మే నెల జీతాలను నిలిపివేయాలని చూడటాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ఆధార్ కిట్ల వినియోగం, ఎల్.ఎమ్.ఎస్ కోర్సులు పూర్తి చేయలేదనే నెపంతో క్షేత్రస్థాయిలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ఉద్యోగుల పొట్ట కొట్టేలా ఇటువంటి ఏకపక్ష ఉత్తర్వులు జారీ చేయడం అత్యంత బాధాకరం అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి ఎస్.రాము నాయక్‌లు పేర్కొన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు, వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీల మే నెల వేతనాల నిలిపివేతకు జారీ చేసిన సదరు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరిం చుకోవాలి. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి ఈ జీతాల నిలిపివేత ఆదేశాలను రద్దు చేయవలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున ఖండిస్తున్నాం అన్నారు.

# పంతుల కాలనీ ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సమస్యను పరిష్కరించండి

## - సమావేశంలో అధికారులను కోరిన ఎంపీటీసీ మహబూబ్ బీ

అనంతపురం రూరల్, మే 22 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీ లోని పంతుల కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు, అదేవిధంగా అక్కడ వంట చేసే వంట వారికి త్రాగునీరు లేక తీవ్ర సమస్యలు ఎదుర్కొనడం జరుగుతుందని కావున ఆ పాఠశాలలోని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎంపీటీసీ మహబూబ్ బీ మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో అధికారులు స్పందించి తప్పకుండా పాఠశాలను సందర్శించి అక్కడ తాగునీటి సమస్య ఉంటే ఆ సమస్యను పరిష్కరించి ఆ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ఇటువంటి తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించి త్రాగునీరు అందిస్తామని ఎంపీటీసీకి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడు తూ పంతుల కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు లేక గత కొన్ని నెల లుగా విద్యార్థులు త్రాగునీరు కోసం ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతుందని, ఆ పాఠశాలలో త్రాగునీరు నిలువ ఉంచడం కోసం మా సొంత ఖర్చులతో రెండు వాటర్ ట్యాంకులు అందించడం జరిగిందని, కావున అధికారులు అక్కడ ఉన్న తాగునీటి సమస్యను తప్పకుండా పరిష్కరించి విద్యార్థులకు అదేవిధంగా అక్కడ వంట చేసే వంట వారికి త్రాగునీరును అందించాలని కోరుచున్నానన్నారు.



ఎంపీటీసీ మహబూబ్ బీ

# డీలర్లు ఈపాస్ మిషన్ లో ఎరువులను సరిచూసుకోవాలి. అధికారులు

అనంతపురం రూరల్, మే 22 ప్రభాతవార్త :

ఎరువులు, విత్తనాల డీలర్లు ఈ పాస్ మిషన్ లో వాటి వివరాలను సరిచూసుకోవా లనిఅధికారులుతెలియజేశారు.శుక్రవారం అనంతపురం పట్టణములోని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సీఐ కే. శ్రీనివాసులు ,ఏవో వాసు ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి వెంకట కుమార్ ఆధ్వర్య ంలో ఎరువులు, విత్తనాలు మరియు పురుగు మందులు దుకాణాల్లో తనిఖీ నిర్వహించామని ఇందులో భాగంగా రూ.1,14,500 విలువగల ఎరువులను భౌతిక నిల్వలకు, ఈపాస్ మిషన్ నిల్వలకు తేడాలు ఉండడం వలన, రూ. 84,600/ పురుగు మందులు తాత్కాలికంగా అమ్మ కా లు నిలిపివేయడం జరిగిందన్నారు. డీలర్లు అందరు ఎరు వుల ఈపాస్ మెషిన్‌లో సరి చేసుకోవాలని, అదే విధంగా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిం చకుండా ఎంఆర్ పి ధరలకే ఎరువు లను అమ్మాలని లేనియెడల చట్టప రమైన చర్య లు తీసుకోవడం జరుగు తుందన్నారు.



ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు.

# విజయ్ అకాడమీపై బురదజల్లడం మానుకోవాలి

అనంతపురం కల్చరల్, మే 22 ప్రభాతవార్త

విజయ్ అకాడమీపై బురద చల్లడం మానుకోవాలని అకాడమీ డైరెక్టర్ విజయకుమార్ మీడియా ముందు అన్నారు. తమ అకాడమీపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని, ఎవరినైతే అడ్డుపెట్టుకొని ఈ ఆరోపణలు చేశారో వారే ఇవి అవాస్తవమని చెబుతున్నారు.

ఈ సందర్భంగా కంబదూరు గ్రామానికి చెందిన మమత అక్షయ పాలిటెక్నిక్‌లో ఫ్రీ సీట్ సాధించింది. అదేవిధంగా విజయ్ అకాడమీలో ఫ్రీ సీట్ కోసం అప్లికేషన్ అందజేశారు. ఈ క్రమంలో కొందరు ఫ్రీ సీట్ అని, వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని గొడవ చేయడంతో విజయ్ అకాడమీపై ఆరోపణలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో మమత తనకు ఎలాంటి మోసం జరగలేదని, విజయ్ అకాడ మీపై అనవసర ఆరోపణలు చేయవద్దని ఆమె సూచించారు. స్వశక్తితో ఎదగాలనుకుంటున్న తనను అడ్మిషన్లలో ఎదుర్కోవాలి కానీ, ఇలా దొంగదారిన దెబ్బతీయాలని చూస్తే.. అది వారి అవివేకమే అవుతుందని డైరెక్టర్ విజయ్ అన్నారు. అలాగే తమ అకాడమీ ద్వారా నిరుపేదలకు తక్కువ ఫీజుతో కోచింగ్ ఇస్తూ.. వారి ఉన్నత చదువులకు దారి చూపిస్తున్నా మన్నారు. దళితులంటే మాకు ఎంతో గౌరవం మర్యాద ఉందని, అమా యకులైన వారిని అడ్డుపెట్టుకొని వారికి లేనిపోనివి చెప్పి తమపై వారిని ఉసిగొల్పా రన్నారు. ఇప్పుడు వారే అసలైన నిజానిజాలు తెలుసుకొని మీడియా ముందుకు వచ్చి అన్ని విషయాలు స్పష్టంగా చెప్పారన్నారు.

# వేద మంత్రోచ్ఛారణలతో చతుర్వేద సమ్మేళనం

అనంతపురం కల్చరల్, మే 22 ప్రభాతవార్త

వేద పండితులు వేద మంత్రాలు చతుర్వేద మంత్రాలతో అనంత పునీతమయింది. నగర శివార్లలోని సోముల్ దొడ్డి వద్ద ఉన్న శ్రీ అభయాం జనేయ స్వామి ఆలయంలో కంచి, శృంగేరి పీఠాధిపతుల ఆదేశాలతో లోక కళ్యాణ అర్థం మూడు రోజులపాటు చతుర్వేద సమ్మేళనం కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. అవని శ్రీ శృంగేరి పీఠాధిపతి శ్రీ అద్వైతనంద భారతి స్వామి కార్యక్రమానికి శ్రీకారంగా దీప ప్రజ్వలన చేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని భక్తులకు సూచించారు. అనంత బ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ గోవింద ప్రకాష్ బట్ సోమయాజి పర్యవేక్షణలో నాలుగు వేదాలను ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఋగ్వేద యజుర్వేద సామవేద అధర్వణ వేద పండితులతో వేద మంత్రాలతో హోమాలను ప్రారంభించారు. ఉదయం నుండి చతుర్వేద వేద ఘోషలతో ప్రాంతం ఆధ్యాత్మికత సంతరించుకుంది.



దీప ప్రజ్వలన చేస్తున్న అవని పీఠాధిపతి శ్రీ అద్వైత నంద భారతి స్వామి

# హెల్మెట్ ధారణపై తాడిపత్రిలో అవగాహన ర్యాలీ

తాడిపత్రిఅర్బన్, మే 22 ప్రభాతవార్త

హెల్మెట్ ధారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏఎస్పి రోహిత్‌కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం తాడిపత్రిలో బైకులపై హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. తాడిపత్రిటౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం నుంచి అనంతపురం రోడ్డులో ఉన్న ధ్యాన శివుని విగ్రహం వద్ద ఉన్న బొజ్జయ్య కన్వెన్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో అనంతపురం మహిళ పోలీస్‌స్టేషన్ డిఎస్‌పి మహబూబ్‌బాష, తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి, తాడిపత్రి టౌన్ సిఐ ఆరోహణరావు, తాడిపత్రి రూరల్ ఎస్ఐ ధరణిబాబు, తాడిపత్రి టౌన్ ఎస్ఐలు గౌస్‌బాష, దయాకర్‌తో పాటు వాలంటీర్లు పాల్గొన్నారు.



హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# రాజరాజేశ్వరిదేవికి కుంకుమార్చనలు

తాడిపత్రిటౌన్, మే 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలోని రాజరాజేశ్వరిదేవికి శుక్రవారం కుంకుమార్చనలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు ఎం.యోగానంద కుమార్‌శర్మ, రామకృష్ణశర్మలు బుగ్గరామలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.



రాజ రాజేశ్వరి దేవి అమ్మ వారిని అలంకరిం చిన దృశ్యం



బుగ్గరామ లింగేశ్వర స్వామిని అలంకరిం చిన దృశ్యం

# మహిళలు, చిన్నపిల్లల భద్రతపై అవగాహన

పెద్దవడుగూరు, మే 22 ప్రభాతవార్త

పెద్దవడగూరు మండల పరిధిలోని భీమునిపల్లి, రావలుడికి గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాల్లో ఎస్ఐ ఆంజనేయులు శుక్రవారం పర్యటించి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోజువారీ పనుల నిమిత్తం ఉపాధి హామీ పనులకు వచ్చే మహిళా కూలీలు, వారి వెంట వచ్చే చిన్న పిల్లల రక్షణ మరియు భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆధునిక నేరాలు, సాంకేతికతపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. మహిళా కూలీలందరూ తమ మొబైల్ ఫోన్లలో "శక్తి యాప్"ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో ఈ యాప్ మహిళలకు రక్షణ కవచంలా పనిచేస్తుందని వివరించారు. అలాగే మహిళల భద్రత, హక్కుల కోసం ప్రభుత్వం అందిస్తున్న "స్త్రీ రక్ష పోర్టల్" గురించి కూలీలకు అవగాహన కల్పించారు. అలాగే డయల్ 100, 112 గురించి అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. యువత, విద్యార్థులు గంజాయి వంటి మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. సైబర్ మోసాల పట్ల కూలీలు జాగ్రత్తగా ఉండాలన్నారు. గుర్తుతెలియని లింకులు నొక్కవద్దని, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురై డబ్బులు పోగొట్టుకుంటే, వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

# మహానాడు సభలను విజయవంతం చేయండి

అమడగూరు, మే 22 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణమండపంలో ఈనెల 27, 28 తేదీల్లో తలపెట్టిన మహానాడు సభలను విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ నాయకులతో ఆయన చౌడేశ్వరి కళ్యాణమండపంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమడుగురు మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలకు ఈ నెల 27వ తేదీ 5 గ్రామపంచాయతీలు, 28వ తేదీన మరో 5 గ్రామపంచాయతీలతో మహానాడు కార్య క్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి, కడప, కర్నూలు, అమరావతిలో జరిగే మహానాడు కార్యక్రమానికి మండల వ్యాప్తంగా పెద్దఎత్తున తరలివెళ్లేవారమని అయితే నాయకుల ఆదేశాల మేరకు ఖర్చులు వృధా చేయకుండా ఆయా మండలాల్లోనే మహాసభలు నిర్వహించుకోవాలని ఆదేశించడంతో అమడగూరు మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, డీలర్లు, క్లస్టర్లు బూత్ కన్వీనర్లు, మాజీ జెడ్‌పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ఎనర్జీఎస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది వేలాది సంఖ్యలో తరలి వచ్చి మహానాడు మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎమ్మెల్యే పలె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. మహాసభలకు హాజరయ్యే వారికి మాజీ కన్వీనర్ క్లస్టర్ ఇన్‌చార్జ్ ప్రభాకర్‌రెడ్డి విందు భోజనం ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా 28వ తేదీ మహానాడు సభకు తరలి వస్తున్న తెలుగు దేశం పార్టీ నాయకులకు జేకేపల్లి పంచాయతీ బోడెప్ప అలియాస్ వెంకటరమణ విందుభోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ హైదరవలి, రఘువీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణ, సీని యర్ నాయకులు రమణారెడ్డి, సర్వేయర్ సురేంద్ర, పెద వెంకటరెడ్డి, సప్లయర్ రమేష్, నాగేంద్రరెడ్డి, రామానాయక్, కుమార్‌రెడ్డి, వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు వల్లిపి కిష్టప్ప, స్టూడి యోమూర్తి, భజంత్రీ మూర్తి, మారుతి, డీలర్లు రంగారెడ్డి, రెడ్డప్ప, ప్రసాద్, అంజి, నంజిరెడ్డి, రమణ, ఈశ్వరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు రామాంజులు, గిరినాథ్‌రెడ్డి, శంకర్‌నాయక్, రంగప్ప, లక్ష్మీనరసు, నవీన్, సేన బూత్ కన్వీనర్లు ఇడగుట్ట రామప్ప, కిష్ట, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న గోపాల్‌రెడ్డి

# మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కార్యక్రమం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మే 22 ప్రభాతవార్త

తాడిపత్రి ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పట్టణ పోలీస్‌స్టేషన్ నుండి ర్యాలీగా వెళ్లి బొజ్జయ్య ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకుని మహిళలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా మహిళా సంరక్షణ చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. స్త్రీ రక్ష పోర్టల్, శక్తి యాప్, అత్యవసర సేవల వినియోగంపై వివరించారు. క్రైం అగనెస్ట్ ఉమెన్ నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళ పోలీస్‌స్టేషన్ డిఎస్‌పి మహబూబ్‌బాష, తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి, తాడిపత్రి టౌన్ సిఐ ఆరోహణరావు, తాడిపత్రి రూరల్ ఎస్ఐ ధరణిబాబు, తాడిపత్రి టౌన్ ఎస్ఐలు గౌస్‌బాష, దయాకర్‌తో పాటు దాదాపు 400 మంది మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా అక్కమ్మ దేవతల ఉట్ల పరుస



కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

అమడగూరు, మే 22 ప్రభాతవార్త

అమడగూరు మండల పరిధిలోని బాయిపల్లి చెరువు కట్ట కింద వెలసిన ఏడుగురు అక్కదేవతల ఉట్ల పరుస శుక్రవారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా కోలాటాలు చెక్కభజనలతో అమ్మవారు ఉట్ల పరుస కొనసాగింది. ప్రతి సంవత్సరం మే నెలలో జరిగే ఈ ఉట్ల పరుసకు వేలాది సంఖ్యలో భక్తాదులు పాల్గొని అక్కదేవతలను దర్శించుకుంటుంటారు. ఉట్ల పరుసకు విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం భారీగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి తమ మొక్కులు తీర్చేవిధంగా పూజలు నిర్వహించారు. ఈ ఉట్ల పరుసలో కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుండి అనేకమంది భక్తాదులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా సాగిన సర్వసభ్య సమావేశం

అనంతపురం రూరల్, మే 22 ప్రభాతవార్త

అనంత రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వరలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో దివాకర్ నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో వివిధ శాఖ అధికారులు మండలంలో చేపట్టిన పనుల వివరాలను చదివి సభ్యులకు వినిపించి తూతూ మంత్రంగా సమావేశమును ముగించారు. ఈ సమావేశానికి కొన్ని శాఖ మండల అధికారులు హాజరు కాలేదు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, గ్రామాల్లో ఏర్పడిన సమస్యలను పంచాయతీ అభివృద్ధి అధికారుల ద్వారా నెరవేర్చడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వివరా లను తెలి యజేస్తున్న డిప్యూటీ ఎంపీడీవో.

# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన నిందితుడు జైలుకు

లేపాక్షి, మే 22 ప్రభాతవార్త

బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి రెండోసారి పేకాట ఆడుతూ పట్టుబడిన యువకుడిని లేపాక్షి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. లేపాక్షి మండలం తిలక్‌నగర్‌కు చెందిన మెగా హర్ష (22) గతంలో పేకాట కేసులో పట్టుబడటంతో సెక్షన్ 126 బిఎన్ఎస్ఎస్ కింద ఏడాది పాటు బైండోవర్ చేసి, 5 లక్షల స్వీయ భద్రతా బాండ్ అమలు చేశారు. అయితే పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ సదరు యువకుడు మార్చి 22న మళ్లీ పేకాట ఆడుతూ రెండోసారి పట్టుబడ్డాడు. బైండోవర్ నిబంధనల ఉల్లంఘనపై మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి నోటీసులు జారీ చేయగా నిందితుడు సరైన వివరణ ఇవ్వలేదు. దీంతో తహశీల్దార్ డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేయగా హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఇది ఒక గుణపాఠమని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సిఐ జనార్ధన్ హెచ్చరించారు.



నిందితున్ని అదుపులోకి తీసుకున్న దృశ్యం

CHANGE OF SURNAME

I, **NUKALA HASANTHI* (Old Surname) W/o NUKALA KAMALAKAR RAO R/o 11-410, OBULADEVA NAGAR, Anantapur, Ananthapuramu(D)-515001 AP, I Have changed my New Surname as YEDDU HASANTHI, Here after my name is known as *YEDDU HASANTHI* (NEW Surname) W/o NUKALA KAMALAKAR RAO

# వృద్ధాశ్రమానికి కావడి ప్రవీణ్‌కుమార్ దంపతులు నిత్యావసరసరుకులు పంపిణీ

తనకల్లు, మే 22 ప్రభాతవార్త

తనకల్లు మండలం తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్‌కుమార్, లక్ష్మీదేవి దంపతులు అమడుగూరు మండలంలోని గాజులవారిపల్లి గ్రామం వద్ద ఉన్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమానికి శుక్రవారం నిత్యావసరసరుకులు పంపి ణీ చేశారు. కావడి ప్రవీణ్‌కుమార్ దంపతులు తమ పెళ్లి రోజును పురస్క రించుకుని వృద్ధాశ్రమానికి బియ్యం ప్యాకెట్లు, తదితర నిత్యావసరసరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కావడి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మన జీవితంలో వచ్చే ప్రత్యేక రోజులను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, సమాజంలో ఉన్న నిరుపేదలు, అనాథలు మరియు వృద్ధులకు సాయం చేయడం ద్వారా జరుపుకుంటే ఆ తృప్తి వేరుగా ఉంటుందన్నారు. వృద్ధులను ఆదరించడం మన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ప్రవీణ్‌కుమార్, లక్ష్మీదేవి దంపతులు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశ్రమంలోని వృద్ధులు మనస్ఫూర్తిగా దీవించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.



04ATP22.qxd:04ATP22.qxd 01/01/01 6:26 AM Page 1



## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చదువుకోవడం గొప్ప అదృష్టం - ఎమ్మెల్యే కాలవ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రాయదుర్గం మే 22ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఎంతో అంకిత భావంతో శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అలాంటి పాఠశాలల్లో చదువుకోవడం గొప్ప అదృష్టమన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతూ పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థినులకు రాయదుర్గంలోని జయంతి రుద్రయ్య శెట్టి కళ్యాణ మండపంలో శుక్రవారం ఆయన ప్రతిభ పురస్కారాలను అందజేశారు. పదవ తరగతిలో 550 కంటే ఎక్కువ మార్కులు సాధించిన 75మంది విద్యార్థిని విద్యార్థులతో పాటు, స్కూల్ టాపర్, 100 ఫలితాలు సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 100 విద్యార్థులు పాసైన సబ్జెక్టు ఉపాధ్యాయులకు మెమెంటోలు, ప్రశంస పత్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల దశలోనే నవ సమాజ నిర్మాణానికి పునాది పడుతుందన్నారు.

విలువలు, క్రమశిక్షణ అన్నీ ఈ దశలోనే అలవడతాయన్నారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి సుమారు రూ.90 వేల వరకు ఖర్చు చేస్తోందన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాయదుర్గం నియోజకవర్గ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలన్నారు. మన విద్యార్థులు ప్రతిభలో ఎవరికీ తీసిపోరని, సరైన దిశలో శ్రమిస్తే అత్యున్నత స్థానాలు అధిరోహించే సామర్థ్యం ఉందన్నారు. ప్రజాప్రతినిధుల కంటే బ్యూరోక్రసీకే సమాజానికి సేవ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. భౌగోళికంగా, నైసర్గికంగా రాయదుర్గం కర్ణాటక సరిహద్దుల్లో ఉండటంతో ఇతర ప్రాంతాలకు తీసిపోనీ విధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. చదువు విలువ తెలిసిన వ్యక్తి కావడం తోనే ఆనంద్ జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నెగ్గి కలెక్టర్ పదవి పొందారన్నారు. రాయదుర్గం ప్రాంత విద్యార్థులు కూడా ఆయనలాగే విద్యలో ప్రతిభావంతులై ఉన్నత స్థానాలకు చేరాలని ఎమ్మెల్యేగా తాను హృదయపూర్వకంగా కోరుకుంటున్నానన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో తగిన శిక్షణ లేని వారు కూడా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హతలు, అనుభవం, బాధ్యతతో కూడిన ఉపాధ్యాయ వ్యవస్థ విద్యార్థుల భవిష్యత్తును బలంగా తీర్చి దిద్దుతోందన్నారు. అత్యంత ప్రతిభావంతులు కావడం వల్లే పోటీ పరీక్షల్లో లక్షల మందితో పోటీపడి ఉద్యోగాలు సాధిస్తున్నారన్నారు. సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదవి మీ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల అందమైన భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చక్కగా శ్రమిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయుల మార్గ దర్శకత్వాన్ని గౌరవిస్తూ... భవిష్యత్తులో ఈ ప్రాంతానికి, గర్వకారణంగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి, కురుబ మల్లెన్న, కురుబ హనుమంతు, వన్నా రెడ్డి, కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, బండి భారతి, కురుబ ప్రశాంతి, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడును జయప్రదం చేయండి..

### మడకశిర నియోజకవర్గంలో ప్రతి క్లస్టర్ లో మహానాడు విజయవంత కావాలి - ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని నియోజకవర్గవ్యాప్తంగా సద్వినియోగం చేసుకోవాలి - నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు పిలుపు


నాయకులు,కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ మే 22 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ పెద్దపండుగ, పసుపు పండుగ మహానాడు కార్యక్రమాన్ని మడకశిర నియోజకవర్గంలో పెద్దఎత్తున విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు , శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు పిలుపునిచ్చారు. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో ఈరోజు నియోజకవర్గ పార్టీ నేతలతో ఎం.ఎస్.రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 27, 28 తేదీల్లో క్లస్టర్ వారీగా ఆన్ లైన్ లో జరగనున్న మహానాడు కార్యక్రమం, దాని ఏర్పాట్లు తదితర అంశాలపై నాయకులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. పార్టీ పిలుపు మేరకు ఈ యేడాది మహానాడు కార్యక్రమం వర్చువల్ గా జరగనున్న నేపథ్యంలో క్లస్టర్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎం.ఎస్.రాజు వివరించారు. ప్రతి క్లస్టర్ లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని, 100అంగుళాల ఎల్.ఈ.డీ స్క్రీన్ ఏర్పాటు చేసుకోవాలని, ల్యాప్ టాప్, ఇంటర్నెట్ సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని, ట్రైపాడ్ తో కూడిన కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, సౌండ్ సిస్టం ఏర్పాటు విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తదితర అంశాలన్నీ నాయకులకు ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతి క్లస్టర్ లో 300 కు తగ్గకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనేలా ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసుకుని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎల్ నినో ప్రభావం, వేడి వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యకర్తలకు నిత్యం మంచినీరు, మజ్జిగ, నాణ్యమైన ఆహారం, అల్పాహారం వంటి వాటి పంపిణీలో తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని మడకశిర నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని, ఈ విషయంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వెనుకబడిన నియోజకవర్గం అభివృద్ధికి సహకరించండి - కలెక్టరుకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి


కలెక్టర్కు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే

రాయదుర్గం మే 22 ప్రభాతవార్త

అత్యంత వెనుకబడిన రాయదుర్గం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తగిన సహకారం అందించాలని జిల్లా కలెక్టరు ఆనంద్ కు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం రూరల్ మండలం 74ఉడేగోళంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం నిర్వహించిన"ఒక నెల - ఒక గ్రామం నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ, వెనుకబడిన రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇక్కడ ప్రధానంగా విస్తరిస్తున్న ఏడారి ఛాయల నివారణ, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టరును కోరారు. కనేకల్, బొమ్మనహాళ్ ప్రాంతాల్లో సుమారు 20 వేల ఎకరాల్లో ఇసుక మేటలు, దిబ్బలు విస్తరిస్తుండటం ఆందోళనకరమన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు ఆదేశాల మేరకు కొన్ని నివారణ కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, అవి మాత్రమే సరిపోవని అభిప్రాయపడ్డారు. ఎడారి నివారణపై ప్రత్యేక నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి శాస్త్రీయ అధ్యయనం నిర్వహించామని, అలాగే ముఖ్యమంత్రి నేమకల్లు పర్యటన సందర్భంగా ఈ సమస్యను ప్రస్తావించామన్నారు. రాజస్థాన్లో ఎడారి నివారణకు అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయడానికి ఆయన ప్రత్యేక బృందాన్ని పంపారని తెలిపారు. కమిటీ సమర్పించిన సిఫార్సులు పరిశీలించి, ఎడారి నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో హంద్రీ-నీవా పథకంలో 36 సిప్యాకేజీ కింద కాలువ పనులకు ముఖ్యమంత్రి త్వరలో ఆమోదం తెలపనున్నారని చెప్పారు. అలాగే ప్రతి పాదన దశలో ఉన్న ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధి విషయంపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. హగరి-వేదవతి నదుల పరివాహక ప్రాంతాల్లో భూగర్భ చెక్డ్యాముల నిర్మాణ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో రెవెన్యూ, పాలనా పరమైన అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ స్థాయి అధికారి వరుసగా నాలుగు సార్లు సమావేశాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయమన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వంటి ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా పాల్గొనడం ఉడేగోళం గ్రామ ప్రజల అదృష్టమని వ్యాఖ్యానించారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రజలతో కలిసి చర్చించడం ద్వారా అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే కాలవ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజల ఆశలను వమ్ము చేయద్దు - ప్రజా సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు కార్యక్రమంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


కలెక్టర్ కు సమస్యలను విన్నవిస్తున్న ప్రజలు

నల్లమాడ మే 22 ప్రభాతవార్త,

సమస్యల పరిష్కారం కోసమే ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు కార్యక్రమం చేపట్టామని వారి సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశతో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వారి సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సూచించారు. శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల సమస్యలపై నల్లమాడలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధ్యక్షతన ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు సమస్యల కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ కొండయ్య, ఆర్డిఓ సువర్ణ, డీఈవో కిష్టప్ప జిల్లాస్థాయి అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు, ఆరు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఒక ఒక నెల ఒక్క నియోజకవర్గం నాలుగు పర్యటనలు ప్రత్యేక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్ తొలుత ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సుందర రెడ్డిలు కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి తరలి వచ్చిన ఫిర్యాదారులు దాదాపు 139 వరకు తమ సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారదర్శక పాలన అందించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామస్థాయి సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆరు మండలాల తహసిల్దార్లు మనోజ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవోలు అంజినప్ప, హౌసింగ్, విద్యుత్తు, మండల అధికారులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం చంద్రబాబు అండ

### లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె


లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే,మాజీ మంత్రి

పుట్టపర్తి టౌన్, మే 22, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా నియోజవర్గానికి చెందిన 15 మందికి మంజూరైన రూ.5,99,357 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంగాధర్ నాయుడు, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ విధానంలో మహానాడుని విజయవంతం చేద్దాం

### - మహానాడుపై పార్టీ నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత


కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు

అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడును పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పొదుపు చర్యల్లో భాగంగా తొలిసారిగా వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మహానాడుకు సంబంధించి అనంత పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, ప్రధాన కార్యదర్శులు, కో క్లస్టర్ ఇన్చార్జిలు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పార్టీలో పొదుపు చర్యలను అమలు చేయాలనే ఉద్దేశంతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ పసుపు పండుగను సరికొత్త సాంకేతికతతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 27, 28 తేదీలలో రెండు రోజుల పాటు ఈ డిజిటల్ మహానాడు వేడుకలు జరుగుతున్నాయని, పార్టీ కేంద్ర కార్యాలయం ఖిఎన్టీఆర్ భవన్ఖి లో కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్టీఆర్ భవన్ నుంచే ప్రత్యేక స్టేజీని ఏర్పాటు చేసి మహానాడు ఆన్లైన్ కార్యక్రమాలను పార్టీ తీర్మానాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో క్లస్టర్ల వారీగా ప్రత్యక్ష ప్రసారం చేస్తారన్నారు. ఈ వేడుకల్లో కేడర్, క్షేత్రస్థాయి నాయకులు పాల్గొనే విధంగా అధిష్టానం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్నవారంతా ఈ వేడుకల్లో పాల్గొనేలా నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. దీనిపై ముందే అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఈ డిజిటల్ మహానాడులో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రజా దర్బార్లో పలు సమస్యలపై వినతులు :** నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కడ ఉన్నా వెంటనే స్పందించాలని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఇందులో ప్రధానంగా తాగునీరు, రోడ్లు, భూ సమస్యలు, విద్యుత్, పాఠశాలలో అడ్మిషన్లు వంటి అంశాలపై అర్జీలు ఇచ్చారు. ప్రజలతో ఎమ్మెల్యే సునీత ఓపికగా మాట్లాడుతూ వారి సమస్యలు విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తాగునీటి సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించామని, ఎక్కడైనా సమస్య ఉందని తెలిసిన వెంటనే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయడం, లేదా ప్రత్యామ్నాయ మార్గాలను చూపిస్తున్నట్లు వెల్లడించారు. భూ సమస్యల విషయంలో అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని, బాధితులకు పరిష్కారం చూపాలని లేదా సమస్యపై స్పష్టత ఇవ్వాలని సూచించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## జన విజ్ఞాన వేదిక బలోపేతానికి కృషి చేద్దాం

### - మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్



సభ్యత్వ నమోదు వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో

ప్రజలు శాస్త్రీయంగా ఆలోచించాలని, మానవత్వంతో జీవించాలని కోరుకునే జన విజ్ఞాన వేదికలోకి ఎక్కువ మంది సభ్యులను చేర్పించి బలోపేతానికి కృషి చేద్దామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు. శుక్రవారం సంగమేష్ నగర్ లోని జెవివి జిల్లా కార్యాలయంలో సభ్యత్వ నమోదు ప్రచారంనకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, దేశ స్వావలంబన కోసం సైన్స్, అనే నినాదాలతో 1988లో ఏర్పడి గత 38 సంవత్సరాలుగా తెలుగు ప్రజలతో మమేకమై శాస్త్రీయ దృక్పథం కోసం కృషి చేస్తుందని అన్నారు.శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం, శాస్త్రీయ ప్రచారంలో జన విజ్ఞాన వేదిక ప్రజలను చైతన్య పరుస్తుందని అన్నారు.ప్రస్తుత తరుణంలో శాస్త్రీయ ఆలోచన క్రమాన్ని ఆటంకపరచి, అడ్డుకునే శక్తులు అనేకం సమాజంలో ఉన్నాయని అలాంటి వాటి నుండి ప్రజలను అప్రమత్తం చేసే కర్తవ్యం జన విజ్ఞాన వేదిక చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మన తెలుగు రాష్ట్రాలలో పనిచేస్తున్న అతి పెద్ద ప్రజాసైన్స్ ఉద్యమవేదిక అయినా జెవివి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈరోజు నుండి జూన్ 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని, అందులో భాగంగా మన జిల్లాలో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ భాస్కర్ తెలిపారు,కావున అధిక సంఖ్యలో జెవివిలో సభ్యులుగా చేరాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, జిల్లా కోశాధికారి ఎస్.మహమ్మద్ జిలాన్, జిల్లా నాయకులు ఎం.రామిరెడ్డి,ఎస్. తిరుపాల్, కె.ప్రసాద్ రెడ్డి, వై.రామకృష్ణ, ఎ.ప్రసాద్, జి.ముత్యాలన్న, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో గాలివాన బీభత్సం

### - సిబి రోడ్డులో నేలకొరిగిన భారీ వృక్షాలు - అర్ధరాత్రి నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం


యల్లనూరు రోడ్డు సర్కిల్లో చెట్టు విరిగిపడిన దృశ్యం


కృష్ణాపురం జీరోరోడ్డులో రేకుల్ షెడ్ కూలిన దృశ్యం


మార్కండేయస్వామి ఆలయం వద్ద రోడ్డుపై విరిగిపడిన చెట్లు


విజయలక్ష్మి థియేటర్ వద్ద వేర్లతో రోడ్డుపై పడిన చెట్టు

తాడిపత్రిఅర్బన్, మే 22 ప్రభాతవార్త

తాడిపత్రిలో గురువారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. అర్ధరాత్రి 12 గంటలకు మొదలైన గాలివానకు సిబి రోడ్డులోని భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. భారీ వృక్షాలు విద్యుత్ తీగలపై పడడంతో కరెంటు స్తంభాలు విరిగి కింద పడ్డాయి. సిబి రోడ్డులోని మార్కండేయస్వామి ఆలయం వద్ద, యల్లనూరు రోడ్డులోని విజయలక్ష్మి థియేటర్ వద్ద, కృష్ణాపురం జీరో రోడ్డు, విజయ బార్ అండ్ రెస్టారెంట్, నూతన కూరగాయల మార్కెట్ వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు ఈదురు గాలులకు విద్యుత్ తీగలు మీద పడి రోడ్డుపైన కూలిపోయాయి. వినాయక కాంప్లెక్స్ వద్ద ట్రాన్స్ఫార్మర్ల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో యల్లనూరు రోడ్డు ద్వారకా కాంప్లెక్స్ వద్ద నుంచి ఆర్టీసి బస్టాండ్ సర్కిల్ వరకు అర్ధరాత్రి 12 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత వారం రోజుల నుంచి ఉక్కపోతతో ఇబ్బంది పడిన ప్రజలకు కురిసిన వాన ఉపశమనం కలిగించడంతో పాటు విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ఇబ్బంది కలిగించింది. విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న వృక్షాలను తొలగించి విరిగిపోయిన కరెంటు స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ను పునరుద్ధరించారు. అక్కడక్కడ చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని శనివారంలోపు పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా ఉంటుందని ట్రాన్స్కో ఏడిఈ ప్రభాకర్రావు పేర్కొన్నారు.

## తెలుగు సాహిత్యంలో జి.యమున రాణికి డాక్టరేట్

### - మల్లాది వెంకటకృష్ణమూర్తి సాంఘిక నవలలపై పరిశోధన


పిహెచ్‌డి పట్టా పొందిన జి.యమున రాణి

అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి ఉన్నత విద్యాసంస్థ తెలుగు సాహిత్య విభాగంలో పరిశోధన నిర్వహించిన జి.యమున రాణికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాను ప్రదానం చేసారు. ఈ సమాచారాన్న విశ్వవిద్యాలయ అధికారులు శుక్రవారం వెల్లడించారు. మల్లాది వెంకటకృష్ణమూర్తి తొలి దశకం సాంఘిక నవలలు-పాత్ర చిత్రణ అనే అంశంపై ఆచార్య మాడిగుల ప్రఫుల్ల పర్యవేక్షణలో, డాక్టర్ మల్లా పెంచల ప్రసాద్ సహకారంతో ఆమె సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయం ఆమోదించింది. మల్లాది వెంకటకృష్ణ మూర్తి రచనలలో మధ్యతరగతి జీవనం, కుటుంబ సంబంధాలు, మహిళా పాత్రల భావ ప్రపంచం, సామాజిక మార్పుల ప్రతిబింబం వంటి అంశాలను యమున రాణి తన పరిశోధనలో విశ్లేషించారు. పాత్రల నిర్మాణం, కథన శైలి, సామాజిక స్పృహను శాస్త్రీయ దృక్పథంతో అధ్యయనం చేసినట్లు అధ్యాపకులు తెలిపారు. డాక్టర్ జి.యమున రాణి గత ఏడు సంవత్సరాలుగా శ్రీ సత్యసాయి ఉన్నత విద్యాసంస్థలో సహాయ ఆచార్యురాలిగా సేవలందిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలు సమర్పించడంతో పాటు కవితలు, వ్యాసాలు, పుస్తకాలు రచించారు. సాహిత్య, సామాజిక రంగాల్లో ఆమె చేస్తున్న సేవలను విశ్వ విద్యాలయ అధికారులు అభినందించారు. ఈ నెల 15న వైవా పరీక్ష నిర్వహించగా, 16న విశ్వవిద్యాలయం డాక్టరేట్ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి ఉన్నత విద్యాసంస్థలు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, సాహితీవేత్తలు జి.యమున రాణికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం


పొందిన ధృవపత్రాలు, బహుమ తులనుచూపుతున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, మే 22 ప్రభాతవార్త

అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం(ఇంటర్నేషనల్ డే ఆఫ్ బయోడైవర్సిటీ-2026)ను అనంతపురం జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. మొదట జీవవైవిధ్యం అవగాహన అనే అంశం మీద విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖ నము పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ కాలేజ్ బాటనీ ఆచార్యులు డాక్టర్ రఘు రాములు చేత జీవవైవిధ్యం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో ఉన్న బొటానికల్ పార్కులో ఉన్న అంతరించి పోతున్న, అరుదైన, వివిధ రకాల మొక్కలు వృక్షాలను ప్రత్యక్షంగా చూపించి వాటిని గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్జీసి రీజినల్ కోఆర్డినేటర్ ఆనంద భాస్కర్ రెడ్డి, జిల్లా ఎన్జీసీ బాధ్యులు మేడా ప్రసాద్, శైలజ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మదన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సూరిబాబు, రామచంద్ర, రాము, వెంకటరంగయ్య తదితరులు పాల్గొన్నారు.